## చలివేంద్రాన్ని సర్పంచ్ గారే సంహేద్ర ప్రారంభం



**రాయపర్తి ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):**

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ప్రజలు ప్రయాణికులకు వేసవి దాహాన్ని తీర్చేఅందుకు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మండల అభివృద్ధి అధికారి గూగులోత్ కిషన్ నాయక్ కలిసి సర్పంచ్ గారే సంహేద్ర బిక్షపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి ఎండ తీవ్రత అధిక ఉష్ణోగ్రత రోజురోజుకు పెరుగుతున్నాయని దాహంతో ఇబ్బంది పడకుండా చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నారూ. ప్రజలు ఎండ తీవ్రత ఉన్నందున ఉదయం 11 గంటల నుంచి 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటికి రావాలని, తప్పనిసరిగా తలకు టోపీ లేదా తలపాక ధరించాలని సూచించారు. ధరించి మంచినీరు మజ్జిగ కొబ్బరినీరు వంటి ద్రవప్రదార్థాలు తీసుకోవాలని వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్లె వినోద్, కారోబార్ రామచంద్రయ్య, వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెడుపాక అంజయ్య కు ఐదు వేల ఆర్థిక సహాయం పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):**

మండలంశివరామాపురం' గ్రామానికి చెందినబీఆర్ఎస్ పార్టీ నాయకులు చెడుపాక అంజయ్యఅనారోగ్యంతో హైదరాబాద్ బసవతారకం హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటుండగా వారిని హాస్పిటల్ లో సందర్శించి ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 5000 రూపాయలు' ఆర్థిక సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెడుపాక కుమారస్వామి, పార్టీ నాయకులు చెడుపాక యాకయ్య, బందు యాకయ్య, పరుశరాములు, ప్రశాంత్, నాగరాజు, ఆనందం, జగదాంబ, అరుణ, పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు పై అభినందనలు



**మహాదేవపూర్ ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):**

చలివేంద్రం ఏర్పాటు చేసిన మాజీ జెడ్పిటిసి తిరుపతి రెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు అభినందించారు సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద, మాజీ జెడ్పిటిసి చల్ల తిరుపతి రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటన సందర్భంగా మాజీ స్పీకర్ దివంగత నేత శ్రీపాదరావు స్మారక చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా చలివేంద్రం ప్రజలకు ప్రయాణికులకు అందుబాటులో ఉండే విధంగా పెట్రోల్ బంక్ సమీపంలోని జాతీయ రహదారి పై చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా


ఈ చలివేంద్రాన్ని పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు సందర్శించి, నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తిరుపతిరెడ్డి తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్య . ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత..




రాయపర్తి, ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి):ప్రభుత్వ పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత అన్నారు. గన్నారం గ్రామంలో ఉపాధ్యాయ బృందం ఇంటింటికి తిరుగుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం లోనే విద్యను అందిస్తున్నాం.మన పిల్లలను మనబడిలో చదివించుకొని పాఠశాల తో పాటు గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని ప్రచారం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో రుచికరమైన రాగిజావ మధ్యాహ్న భోజనం ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు రెండు జతల యూనిఫార్మ్స్ ఇస్తున్నాం. పిల్లల చదువుపై శ్రద్ధ వహిస్తూ ప్రతి నెల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహణ అలాగే విద్యార్థులకు విజ్ఞానం మానసికల్లాసం కొరకు పర్యటనలు విజ్ఞాన యాత్రలు నిర్వహిస్తూ విద్యార్థుల కు కావలసిన సౌకర్యాలను కల్పిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వనమాల, సౌమ్య, వసంత, దివ్యవాణి, దయానంద్,సంపత్, నవీన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు.



పరకాల ఏప్రిల్ 19 (వుదయం ప్రతినిధి): పరకాల మున్సిపల్ పరిధిలోని 1వ వార్డుకు చెందిన మంద సురేష్ఇందిర గార్ల గృహ ప్రవేశం మరియు వారి కుమారులు మంద విశ్వన్, మంద హన్సిత్ పంచ (దోతి) కట్టించుట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ , పరకాల మున్సిపల్ కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్, మాజీ కౌన్సిలర్స్ నల్లెల అనిల్ కుమార్,

మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు నాయకులు బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు.

## ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన ఆశా కార్యకర్తలు



**చిట్యాల, ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూరుపల్లిలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగే రైతు బహిరంగ సభకు బయలుదేరుతున్న చిట్యాల మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన రైతులకు నాయకులకు గ్రామానికి చెందిన ఆశా కార్యకర్తలు తోట అనిత జన్నే రమా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్రమైన ఎండల దృష్ట్యా వడదెబ్బ డిహైడ్రేషన్ నుండి కాపాడడానికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు.

## ప్రారంభమైన ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు

**భూపాలపల్లి ఏప్రిల్ 20 (వుదయం విలేకరి):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా సార్వత్రిక విద్యాపీఠం ( ఓపెన్ స్కూల్ సొసైటీ) ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి మరియు ఇంటర్ పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారియం. రాజేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. డిఇఓ మరియు ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి పరీక్ష కేంద్రమును సందర్శించారు. పరీక్ష నిర్వహణ మరియు మౌలిక సదుపాయాల ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. పదవ తరగతిలో 385 మంది విద్యార్థులకు గాను 53 విద్యార్థులు గైర్హాజరు అయినట్లు, ఇంటర్లో 611 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 70 మంది గైర్హాజరైనట్లు వారు తెలియజేశారు. ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి సామల రమేష్ భూపాలపల్లి మండలంలోని ఐదు పరీక్ష కేంద్రాలను సందర్శించారు మాల్ ప్రాక్టీస్ నిరోధించుటకు ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్యవేక్షించాయి.

## మండలంలో రేషన్ బియ్యం దందా... డీలర్ల అక్రమాలపై అనుమానాలు?

**ఖానాపురం, ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):**

మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు రేషన్ షాప్ ల వద్ద బియ్యం దందా అక్రమంగా కొనసాగుతున్నట్టు ఆరోపణలు జోరుగా వస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్న పలు రేషన్ షాపు డీలర్లు అక్రమాలకు పాల్పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై నిర్లక్ష్యం వహించడం ప్రజలు లబ్ధిదారులు సంబంధిత అధికారులపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.గత రెండు మూడు రోజుల క్రితం మండల కేంద్రంలోని యడ్ల సునీతమోహన్ రెడ్డి రేషన్ షాపులో జరిగిన తనిఖీలు ఈ అనుమానాలకు నిజం అనిపించే విధంగా ఉన్నాయి. సివిల్ సప్లై అధికారులకు అందిన పక్కా సమాచారం మేరకు షాపును తనిఖీ చేయగా, రికార్డుల్లో చూపిన స్టాక్ కంటే సుమారు 16 క్వింటాళ్ల బియ్యం అధికంగా నిల్వ ఉన్నట్లు గుర్తించినట్లు సివిల్ సప్లై డిటి సంధ్యారాణి తెలిపారు. ఇట్టి బియ్యాన్ని స్వాధీనం చేసుకొని సంబంధిత డీలర్పై యాక్టు ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా వుదయం విలేకరితో సివిల్ సప్లై డిటి మాట్లాడుతూ

మండల వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరిస్తూ రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు సకాలంలో అందించాలని మండల రేషన్ డీలర్లకు సివిల్ సప్లై డిటి పత్రిక ముఖంగా తెలిపారు.

## ఉపాధి హామీ పనులను రైతులకు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి.

**గ్రీవెన్స్ సెల్ లో సర్పంచ్ శ్రీలతఅశోక్ ఫిర్యాదు.**

**ఖానాపురం, ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):**



జాతీయ ఉపాధి హామీ పనుల్లో ఉపాధి హామీ పనులు కూలీలు చేసే పనులు రైతులకు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అలాంటి పనులకు ప్రాముఖ్యత ఇవ్వాలని మనుబోతులగడ్డ గ్రామ సర్పంచ్ ఆబోతు శ్రీలతఅశోక్ యాదవులు కలెక్టరేట్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు ప్రజలకు ఉపయోగపడే పనులను చేసేది పోయి ఉపయోగపడని పనులను అడవిలో ఉపాధి కూలీలచే చేయించడం ఎంతవరకు సమంజసమని సంబంధిత అధికారులను ఆమె ప్రశ్నించారు. ఇప్పటికైనా తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి రైతులకు ప్రజలకు ఉపయోగపడే వద్ద ఈజీఎస్ పనులను చేపించే విధంగా అధికారులకుఇన్స్ట్రక్స్ఇవ్వాలని సంబంధిత అధికారులను సర్పంచ్ కోరారు.

## రాష్ట్ర స్థాయి లో ఆవుల లక్ష్య కి రెండవ ర్యాంక్

**ఎస్ఆర్ఎం విద్యార్థినికి ప్రశంసల వెల్లువ**

**హనుమకొండ, ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి):**



శ్రీనివాస రామానుజన్ ఫౌండషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఓలంపియాడ్ టాలెంట్ టెస్ట్ లో హన్మకొండ కేంద్రం లోని నక్కలగుట్టలోని ఎస్ఎంఆర్ హై స్కూల్ విద్యార్థిని ఆవుల లక్ష్య మూడవ తరగతి లో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించింది. ఆవుల లక్ష్య కి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ రావడం పట్ల ఆమె తల్లితండ్రులు, పాఠశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసి లక్ష్య కి అభినందనలు తెలిపారు. ఈ అవార్డు ని మాజీ భారత ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, రాష్ట్ర మంత్రి సీతక్క చేతుల మీదుగా ఈ నెల 29 వ తేది నాడు శిల్ప కళా వేదికలో అవార్డు ప్రధానం చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థినికి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు రావడం పట్ల ఎస్ఆర్ఎం యాజమాన్యం ఆనందిస్తూ సంబరాలు జరుపుకుంటున్నారు.

## రైతులు బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలి ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి రెడ్డి

**చిలుకూరు ఏప్రిల్ 20:( వుదయం )**

చిలుకూరు, మండల కేంద్రం లో నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు అనుబంధంగా రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య శాఖను ఏర్పాటు చేశారు. సోమవారం శాఖను స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిలుకూరు మండల కేంద్రంలో శాఖను ఏర్పాటు చేయడం వల్ల ఈ బ్యాంకు ద్వారా ఈ ప్రాంత రైతులకు ప్రయోజనం కలగడంతో పాటు లాభం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ బ్యాంకు ద్వారా లభించే రుణాలు ఇతర ఆర్థిక సేవలు నేరుగా రైతులకు చేరడం వల్ల వారికి సాగు పనుల్లో వెసులుబాటు కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మనాగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీతా వెంకటేశ్వర్లు, పెంద్రాతి హనుమంతరావు, ఎడవల్లి పుల్లారావు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ పశువుల రవాణా చేసే వారిపై కఠిన చర్యలు.

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 20 (వుదయం):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : ఎలాంటి అనుమతులు లేకుండా పశువులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని పాల్వంచ సీఐ సతీష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామంలోని పశువుల సంత ప్రాంతంలో సర్పంచ్ బొర్రా సుభద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పశువులు తరలించే క్రమంలో సంబంధిత పత్రాలు ఉండాలని, రైతులకు సంబంధించిన గేదెలను తరలించేటప్పుడు సంబంధిత వాహనంలో ఎక్కువ గేదెలను తరలించకుండా ట్రాలీ లాంటి ఆటోలో ఒకటి లేదా రెండు, మినీ వ్యాన్ లాంటి వాటిలో కనీసం నాలుగు మాత్రమే తరలించే విధంగా ఉండాలని, అవి కూడా అధికారుల అనుమతితో తరలించాలని, కొనుగోలు చేసుకున్న వారు తమకి పాడికి సంబంధించిన గేదలను తరలించాలని అన్నారు. దూరప్రాంతాలకైతే అదే ఆటోలో పశువులకి మేత, మంచి నీటిని అందుబాటులో
ఉంచుకొని కొంత దూరం ప్రయాణించిన తర్వాత విశ్రాంతి కోసం ప్రయాణం ఆపి అదే క్రమంలో మేత మంచినీటిని అందించాలని సూచించారు. గర్భిణి తో ఉన్న (సూడు) గేదలు, లేదా అప్పుడే పుట్టిన గేద దూడ సహా తీసుకువెళ్లే క్రమంలో తప్పకుండా సంబంధిత వెటర్నటీ డాక్టర్ను సంప్రదించి వారి అనుమతులతో తరలించాలని సూచించారు. సంత ప్రాంతం నుండి పశువులను కటిక శాలలకు తరలించవద్దని అట్టి వారి పై నిఘా ఏర్పాటు చేస్తున్నామని, తప్పకుండా అక్రమంగా తరలిస్తూ వ్యాపారాలు చేస్తే చట్టపరమైన చర్యలతో పాటు కొన్ని కఠిన చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాలను తాము తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. వ్యవసాయానికి ఉపయోగపడే ఎద్దులు సంత ప్రాంతంలో కొనుగోలు చేసుకుని వెళ్లే క్రమంలో అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలని సూచించారు. ఎలాంటి అనుమతి లేకుండా పలు వాహనాల్లో పశువులను తరలించే క్రమంలో గాయాలు పాలైనా, ఎక్కువ ఒక్క దానికొకటి ఆనుకొని తరలించిన అట్టి వాహనాన్ని సీజ్ చేయడమే కాకుండా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వారపు సంత ప్రశాంతంగా అధికారుల సూచనల మేరకు సంత నిర్వహించే నిర్వాహకులు నడుపుకోవాలని ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించినా.. వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సై నాగ బిక్షం, పంచాయతీ కార్యదర్శి భవాని, వెటర్నరీ డాక్టర్ రాజేందర్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు రెండా పుల్లారెడ్డి, యారం నాగిరెడ్డి, గ్రామ పెద్దలు సుబ్బరామిరెడ్డి, సీతారామరెడ్డి, దామోదర్ రెడ్డి, చేతుల పెద్ద రత్నం, సుబ్బారెడ్డి, నర్సిరెడ్డి, గ్రామస్తులు సంత నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## పాఠశాలల్లో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై దృష్టి పెట్టాలి: అదనపు కలెక్టర్ భాస్కరరావు

**భువనగిరిఏప్రిల్ 20 (వుదయం):**

పాఠశాలల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రతతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు.99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారోత్సవాల సందర్భంగా సోమవారం భువనగిరి కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహాల వంట గదులు, పరిసరాలు, పారిశుద్ధ్య నిర్వహణ, ఆహార నాణ్యతను పరిశీలించారు.
విద్యార్థులకు అందిస్తున్న భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా చూడాలని సూచించారు. వంటకు ఉపయోగించే సరుకుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతను ఎప్పటికప్పుడు నిర్వహించాలని ఆదేశించారు.
విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అని పేర్కొంటూ, అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి విద్యా ప్రమాణాలను పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడీల సేవలు వెలకట్టలేనివి: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**చండూరు మునుగోడు, ఏప్రిల్ 20 (వుదయం):**

సమాజ నిర్మాణంలో అంగన్వాడీ టీచర్లు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని, వారిది గురుతర బాధ్యత అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కొనియాడారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఆయన 357 మంది అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లకు మొబైల్ ఫోన్లను, చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పాలకుల హయాంలో ప్రజాప్రతినిధులకు తమ ప్రాంత సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే స్వేచ్ఛ కరువైందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ఆ పరిస్థితి మారి సమస్యలను నేరుగా విన్నవించుకునే అవకాశం లభిస్తోందని తెలిపారు. అంగన్వాడీలు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఆయన, ఆరేళ్ల లోపు చిన్నారులను కన్నతల్లిలా సాకుతున్న సిబ్బందికి ప్రభుత్వం ఎంత చేసినా తక్కువేనని పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను సందర్శించి వంటకాలను రుచి చూసిన ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అరబిందో స్కూల్లో కిండర్ గార్డెన్ వేడుకలు

**ధర్మపురి,ఏప్రిల్ 20( వుదయం ప్రతినిధి ):**

మండల పరిధిలోని నేరెళ్ల అరబిందో ప్రీ ప్రైమరీ స్కూల్లో కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ వేడుక సోమవారం కన్నులపండు వగా జరిగింది. యూకేజీ పూర్తి చేసుకుని ఒకటో తరగతి లోకి అడుగుపెడుతున్న చిన్నారుల కోసం పాఠశాల కరెస్పాండెంట్ జాజాల రవీందర్ ఆధ్వర్యంలో ఈ వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కరెస్పాండెంట్ రవీందర్ మాట్లా డుతూ చిన్నారుల తొలి అడుగులు పాఠశాల నుంచే ప్రారంభమ వుతాయని, వారి ఉజ్వల భవిష్య త్తుకు నాంది పలికే విధంగా ఈ వేడుకను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం చిన్నారుల ను ప్రోత్సహిస్తూ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. చిన్నారి విద్యార్థులు తమ పాఠశాల అనుభవాలను గుర్తు చేసుకుంటూ సందడి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీలు రామగారి. సంధ్య, పురంశెట్టి హరీష్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# తిమ్మాపూర్ రైతు వేదికలో అవగాహన సదస్సు

**సన్నాలకు ప్రభుత్వం బోనస్..**

**సాగుపై రైతులకు పిలుపు**

**నిల్వలు పేరుకుపోయి**

**ఉన్న దొడ్డు బియ్యం**

**రైతులు గమనించాలని విజ్ఞప్తి**

**ధర్మపురి,ఏప్రిల్ 20( వుదయం ప్రతినిధి ):**




రానున్న వానాకాలం (ఖరీఫ్) సీజన్లో రైతులందరూ విధిగా సన్నరకం వరి సాగు వైపు మళ్లాలని ఏఈఓ సమత పిలుపునిచ్చారు. సోమవారం తిమ్మాపూర్ రైతు వేదికలో రైస్ మిల్లర్లు, రైతులతో కలిసి నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. మార్కెట్ అవసరాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలను దృష్టిలో ఉంచుకుని సాగు విధానంలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు.ప్రస్తుతం రైస్ మిల్లుల్లో దొడ్డు రకం బియ్యం భారీగా పేరుకుపోయినట్లు మిల్లర్లు ఈ సందర్భంగా రైతుల దృష్టికి తీసుకెళ్లారు. దాదాపు 5 లక్షల టన్నుల దొడ్డు బియ్యం నిల్వలు నిలిచిపోయాయని, దీనివల్ల కొత్తగా పండించే దొడ్డు రకానికి మార్కెట్లో ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లభించే అవకాశం లేదని వివరించారు. పొరుగు జిల్లాల్లో ఇప్పటికే 90 శాతం పైగా రైతులు సన్నరకం సాగు చేస్తున్నా రని, మన జిల్లా రైతులు కూడా అదే దిశగా అడుగులు వేయాలని కోరారు.సన్నరకం వరి పండించే రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా బోనస్ ప్రకటించిన విషయాన్ని ఏఈఓ సమత గుర్తు చేశారు. మంచి డిమాండ్ ఉన్న సన్న రకాలను సాగు చేస్తే ఆర్థికంగా లాభసాటిగా ఉంటుంది. దొడ్డు రకం సాగు చేసి విక్రయించే సమయంలో ఇబ్బందు లు పడే కంటే, ప్రభుత్వ బోనస్ వర్తించే సన్నరకాలను ఎంచుకో వడమే ఉత్తమం అని ఆమె రైతులకు సూచించారు.రైతుల్లో చైతన్యం తెచ్చేందుకు గ్రామగ్రా మాన ఫ్లెక్సీలు, కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వానాకా లం సాగు ప్రారంభానికి ముందే విత్తనాల ఎంపికలో రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైస్ మిల్లర్ సాయిని. శ్రీనివాస్, షాహిన్ వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం




**కాగజ్ నగర్ (వుదయం ప్రతినిధి )** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని బీట్ మార్కెట్లో మార్క్ ఫెడ్ మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్కలు పండించిన రైతుల కోరిక మేరకు, వారికి పూర్తి మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మరియు ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావుల తో మాట్లాడి సిర్పూర్ నియోజకవర్గంలో రెండు మక్కల కొనుగోలు కేంద్రాలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ఒక మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఈ సోమవారం కాగజ్ నగర్ లో ప్రారంభించడం జరిగిందని, రెండో మక్కల కొనుగోలు కేంద్రం కౌటాలలో ప్రారంభిస్తామని తెలిపారు. రైతులు దళారులకు తక్కువ రేటుకు మక్కలు అమ్ముకోకుండా, రూ.2400 మద్దతు ధర పొందవచ్చునని చెప్పారు. ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, డీసీఓ మోహన్, అగ్రికల్చర్ అధికారులు రామకృష్ణ, నాగరాజు, గిరిషన్, కార్తీష, ప్రేమలత, పీఏసీఎస్ కార్యదర్శి సతీష్‌గౌడ్ పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను

# త్వరగా పరిష్కరించాలి

## పలు సమస్యలపై వినతులు స్వీకరించిన కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల (వుదయం ప్రతినిధి)** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అదేశించారు సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను అదనపు కలెక్టర్ ఆర్డీఓ లతో కలిసి స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా తేదీ 20 4 2026 నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 63 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ కోరుట్ల మెట్ పెల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి నరసింహ రావు వివిధ శాఖల జిల్లా అధికారులు తహసీల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# రేకుర్తి హిందూ సమ్మేళనంలో అలరించిన చిన్నారుల నాట్యప్రదర్శన



**కరీంనగర్ (వుదయం ప్రతినిధి)** నగరంలోని రేకుర్తి సాయి మహాలక్ష్మీ ఫంక్షన్ హాల్లో ఆదివారం రాత్రి నిర్వహించిన హిందూ సమ్మేళనంలో చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను అలరించాయి.ప్రముఖ కూచిపూడి నృత్య శిక్షకురాలు వేల్పుల స్వప్న కుమారి వద్ద కూచిపూడి నృత్య సాధన చేస్తున్న చిన్నారులు సుహానీ, హియస్వి, శరణ్య,శృతి, దేవణ్షి, మయూఖ, స్ఫూర్తి, విఙ్ఞ లు ప్రదర్శించిన నాట్య ప్రదర్శనలు హిందూ సమ్మేళనంలో పాల్గొన్న ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు నృత్య శిక్షకురాలు వేల్పుల స్వప్న కుమారి, చిన్నారులను అభినందించారు.

# మెల్లకుంట తండాలో రాజకీయ ఉద్రిక్తత

**నాగిరెడ్డిపేట, వుదయం**



మెల్లకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలో రాజకీయ వాతావరణం రోజురోజుకు వేడెక్కుతోంది. ఇటీవల నూతన గ్రామపంచాయతీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన సభలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ చేసిన వ్యాఖ్యలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఆయన ప్రస్తుత ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అభివృద్ధి చేయలేదని, గతంలో కేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి జరిగిందని చేసిన విమర్శలకు ప్రతిస్పందనగా ఆదివారం మెల్లకుంట తండా కాంగ్రెస్ నాయకులు సమావేశమై బహిరంగంగా ఘాటు కౌంటర్ ఇచ్చారు.

**తండాల నాయకులు భారీగా హాజరు**

ఈ సమావేశంలో మెల్లకుంట తండాతో పాటు బేజగం చెరువు, తదితర తండాల నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వారు విపులంగా వివరించారు. మాజీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ, అవి పూర్తిగా వాస్తవాలకు విరుద్ధమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పల్లె బోగడ తండా సర్పంచ్ పార్వతీశంకర్, గ్రామ అధ్యక్షుడు హరి, మెల్లకుంట తండా ఉపసర్పంచ్ రామావత్ వసురం, మాజీ సర్పంచ్ కొర్ర కేస్లీ వసురం నాయక్, బెజగం చెరువు తండా గ్రామ అధ్యక్షుడు గోపి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు వర్జా నాయక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**ఇందిరమ్మ ఇళ్లతో మారుతున్న తండా రూపురేఖలు**

మాజీ సర్పంచ్ కొర్ర కేస్లీ వసురం నాయక్ మాట్లాడుతూ, గత టీఆర్ఎస్ పాలనలో పేదల పట్ల నిర్లక్ష్యం జరిగిందని ఆరోపించారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాల అమలులో ఆలస్యం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిస్థితి మారిందని పేర్కొంటూ, మెల్లకుంట తండాలో ఇందిరమ్మ ఇళ్ల కింద 11 ఇళ్లు మంజూరు కాగా, అందులో 8 పూర్తయ్యాయని, మిగిలినవి తుది దశలో ఉన్నాయని వెల్లడించారు.

**రాజకీయ వేడి మరింత పెరుగుతోంది**

మొత్తంగా మెల్లకుంట తండాలో రాజకీయ వేడి రోజురోజుకు పెరుగుతోంది. మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలకు కాంగ్రెస్ నాయకులు ఘాటు కౌంటర్ ఇవ్వడంతో స్థానిక రాజకీయాలు మరింత ముదురుతున్నాయి. రాబోయే రోజుల్లో ఈ వివాదం మరింత తీవ్రరూపం దాల్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మహనీయుల ఆశయాలు కొంసాగించాలి



**జగిత్యాల (వుదయం ప్రతినిధి)** జిల్లా కలెక్టరేట్ లో తత్వవేత్త సామాజిక సంస్కర్త మహాత్మ బసవేశ్వర (బసవన్న) జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ 12వ శతాబ్దపు తత్వవేత్తగా బసవేశ్వరుడు సమానత్వాన్ని బోధించారని అనుభవ మంటపం స్థాపించారని అన్నారు కుల లింగ వర్ణ విభేదాలను వ్యతిరేకించిన మహాత్మా బసవేశ్వరుని తత్వాలు దేశ వ్యాప్తంగా ప్రభావం చూపాయని అన్నారు సమాజంలో అహింస ద్వారా సమాజానికి మంచి మార్గాన్ని ఎన్నుకొని జీవించేలా బసవేశ్వడు బోధనలు చేశాడని గుర్తు చేశారు సమానత్వం సత్యం న్యాయం వంటి మహోన్నత విలువలను మన జీవన విధానంగా మార్చాలని బోధించిన మహానుభావుడు బసవన్న అట్టడుగు వర్గాల ప్రజలు ఉన్నతంగా జీవించే విధంగా బసవేశ్వరుడు బరోసా కల్పించాడన్నారు సమాజ హితం కోసం పాటుబడిన బసవేశ్వరుడి మార్గం అందరికి ఆచరణీయమన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బిఎస్ లత బి రాజగౌడ్ జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి జి సునీత జిల్లా స్థాయి అధికారులు వివిధ స్థాయిల అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆలయ నిర్మాణానికి విరాళం



**జన్నారం, 0(వుదయం విలేఖరి)** మంచిర్యాల జిల్లా అఖిల భారత విశ్వకర్మ సంఘం అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్ జన్నారం పంచాయతీ సుందరయ్య నగర్ కాలనీలో నూతన హనుమాన్ ఆలయ నిర్మాణం కోసం రూ.5,116 విరాళం అందజేశారు.ఈ మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ దేవిదాస్, కామెర కవిత, సవాయి రామ్, జయ మంజులకు ఆయన అందజేశారు. కమిటీ సభ్యులు గంగాధర్‌ను ఘనంగా సన్మానించారు.


## అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్ల పంపిణీ

**జన్నారం, (వుదయం విలేఖరి)**

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం నుంచి మంజూరైన సెల్‌ఫోన్లను సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మినారాయణ,వైస్ చైర్మన్ ఫస్సిఉల్లాహ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎమ్మార్వో బక్కయ్య,ఎంపీడీఓ ఉమర్ షరీఫ్,సీడీపీఓ,సూపర్‌వైజర్లు,అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.ప్రభుత్వ పథకాల సమాచారాన్ని వేగంగా చేరవేసేందుకు, పిల్లల, గర్భిణుల డేటా నమోదుకు ఈ ఫోన్లు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.



## ఇళ్ల గణనపై పూర్తి అవగాహన అవసరం



**ఆసిఫాబాద్, (వుదయం ప్రతినిధి):** అసిఫాబాద్‌లోని జిల్లా పరిషత్ సెకండరీ బాలుర పాఠశాలలో జనాభా గణన-2027 తొలి విడత ఇళ్ల గణనపై ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హరిత హాజరై మాట్లాడుతూ, మే 11 నుంచి జిల్లాలో ఇళ్ల గణన ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రతి అంశంపై పూర్తి అవగాహనతో, ఎలాంటి పొరపాట్లు లేకుండా గణన ప్రక్రియను నిర్వహించాలని సూచించారు.హౌసింగ్ బ్లాకులపై స్పష్టమైన అవగాహన ఉండాలని, కచ్చితత్వంతో వివరాలు నమోదు చేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. అధికారులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.

## మాజీ మంత్రి కొప్పుల పుట్టినరోజు వేడుకలు

**ధర్మపురి, (వుదయం ప్రతినిధి):** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలను సోమవారం ధర్మపురి పట్టణంలో బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించా యి. ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ స్థానిక ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనం తరం పట్టణంలోని నంది చౌక్ వద్ద పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సంగి శేఖర్, చిలువేరి శ్యాంసుందర్, పెరుమాండ్ల ఎల్లగౌడ్, చిర్నేని నర్సయ్య, బండారి అశోక్, చుక్క రవి,బాకీ శేఖర్,గుర్రాల సుధాకర్, మురికి శ్రీనివాస్, అనంతుల విజయలక్ష్మి,ఎండీ షమీమా, తరాల కార్తీక్, సయ్యద్ ఆసిఫ్, జెట్టి రాజన్న, ఆనందాసు శ్రీనివాస్, స్తంభంకాడి మహేష్, నక్క రాజేందర్, ముత్తినేని లక్ష్మణ్, మామిడి శ్రీనివాస్, అక్కనపెల్లి సురేందర్, చల్ల రవి, కాశెట్టి విజయ్, కుక్కల గంగారెడ్డి, కాశవేని శ్రీనివాస్, అనంతుల లక్ష్మణ్, పాల్గొన్నారు.



## జన్నారంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

**జన్నారం, ( వుదయం విలేఖరి )**

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన చేతుల మీదుగా ప్రారంభమైన జన్నారం ప్రాథమిక ఆసుపత్రి వద్ద సోమవారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.టీటీడీపీ ఆదిలాబాద్ జిల్లా పార్లమెంటరీ అడ్‌హాక్ కమిటీ సభ్యులు పులిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి చంద్రబాబుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు గంధం పద్మారావు, మండల యువనాయకులు కటకం కోటేశ్, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చంద్రబాబు ప్రజాసేవలను, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




## కళాశాల పరిసరాలను

# శుభ్రంగా ఉంచుకోవాలి

**నారాయణపేట టౌన్ (వుదయం ప్రతినిధి)**

మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మైనారిటీ అధికారి ఎంఏ రషీద్ అన్నారు. సంక్షేమ వారోత్సవాలలో భాగంగా సోమవారం నారాయణపేట లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్నానాల గదులు మరుగుదొడ్లు తనకి చేశారు.ఈ ఎ పి సెట్ క్రాష్ కోర్స్ విద్యార్థులతో మాట్లాడి వంటగది ప్రాంగణాన్ని పరిశీ లించారు. మరుగుదొడ్లతో సహా ప్రాంగణమంతా పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ప్రిన్సిపల్ జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.



# చదువుల పండగ సందర్భంగా ప్రతిభ పోటీలు



**నారాయణపేట టౌన్ (వుదయం ప్రతినిధి)** నారాయణపేట మండలం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవా రం మండల స్థాయి చదువు ల పండుగ 2.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను అభినందించారు. చదువుల పండుగ అనేది కేవలం పోటీ కాదు, విద్యార్థు లలో దాగి ఉన్న సృజనాత్మక తను, నైపుణ్యాలను వెలికి తీసే వేదిక అన్నారు. ప్రతిభా పోటీల్లోమండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో మన మండల పేరు నిలబెట్టాలన్నారు. పుస్తకా లతో పాటు ఆటలు, పాట లు, చిత్రలేఖనం, వక్తృ త్వం వంటి అంశాల్లో రాణించడమే సంపూర్ణ విద్య అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు సమిష్టిగా కృషి చేస్తే ప్రతి విద్యార్థి విజేతే అని పేర్కొ న్నారు.ఈ పోటీలు మూడో తరగతి నుండి ఏడో తరగతి వరకు నిర్వహించడం జరిగిం దనీ తెలిపారు. మండలం లోని వివిధ పాఠశాలల తెలుగు ఆంగ్లము గణితము, క్విజ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి చదువుల పండుగ 2.0 కి ఎంపిక చేశారు.ప్రథమ బహు మతి పొందిన విద్యార్థులు మాత్రమే జిల్లా స్థాయి పోటీ లో పాల్గొనాలనిఎంపికైన విద్యార్థులకు ఎంఈఓ బాలాజీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను, ప్రధానో పాధ్యాయులను ఈ సంద ర్భంగా ఎంఈఓ అభినందిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ప్రధానోపాధ్యాయురాలు భారతి, జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ , వివిధప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంలు అనురాధ,భీమే శ్వరి సునీత కృష్ణారెడ్డి రాజేశ్వరి,పవన్ ,అర్చన, శ్రీకాంత్ ,నర్సింలు,డిఆర్పిలు స్వామి, భీమప్ప ,శ్రీనివాస్ ఎమ్మార్పీలు బాలకృష్ణప్ప, వెంకటేష్, చిన్న నరసింహు లు,రాజేష్ ,చంద్రకాంత్, వివిధ పాఠశాలల విద్యార్థు లు పాల్గొన్నారు.

## బసవేశ్వరుని బోధనలు అనుసరణీయం

**అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, నర్సింగరావు**



**గద్వాల (వుదయం ప్రతినిధి)** కుల, మత, లింగ భేదాలను తీవ్రంగా వ్యతిరేకించి సమాజంలో స్త్రీలకు సమాన హక్కులు ఉండాలని నినదించిన బసవేశ్వరుని బోధనలు అనుసరణీయమని అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు అన్నారు. విశ్వగురు బసవేశ్వరుని జయంతిని పురస్కరించుకొని సోమవారం గద్వాల ఐడిఓసి వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి అధికారులు, వీరశైవ సంఘం నేతలు పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ పాల్కురికి సోమనాథుడు బసవ పురాణం ద్వారా కర్ణాటకకు చెందిన బసవన్న జీవితాన్ని తెలుగులో ప్రసిద్ధి చేశారన్నారు. బసవన్న తన వచన సాహిత్యంతో ప్రజలందరిని కులమతాలకతీతంగా ఏకం చేశారన్నారు. ఆయన బోధనలలోని సమదృష్టి ఎందరినో ఆకర్షించిందని, సూక్ష్మమైన తత్వం సులువుగా బోధపడేదని పేర్కొన్నారు. పలువురు జిల్లా అధికారులు, వీరశైవ సంఘం నేతలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నిర్వహించిన మహాత్మ బసవేశ్వర మహారాజు జయంతి

**వికారాబాద్ (వుదయం బ్యూరో)** వికారాబాద్ లో మహాత్మ బసవేశ్వర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బసవేశ్వర భవన్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొనగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆలంపల్లి రోడ్ లో ఉన్న బసవేశ్వర విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా ఉత్సవాల్లో పాల్గొన్నారు. వికారాబాద్ కలెక్టరేట్లో కలెక్టర్ దీపక్ తివారి బసవేశ్వర మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసిన వాళ్ల అర్పించారు.

**మహాత్మ బసవేశ్వర మహారాజు చరిత్ర ఏమిటి...!**

బీసీలు, మహిళలు, ఇతర వర్గాలు చట్టసభల్లో ప్రాతినిధ్యం కోసం కొట్లాడుతున్నాయి. ఆర్థిక, సామాజిక అసమానతలపై ఇప్పటికీ అనేకచోట్ల పోరాటాలు జరుగుతున్నాయి. కానీ, ఎప్పుడో శతాబ్దాల కిందటే కుల, మత, వర్గ, వర్ణ వ్యవస్థలను, అసమానతలను రూపుమాపేందుకు సమరభేరి మోగించిన గొప్ప సంఘసంస్కర్త బసవేశ్వరుడు.నేటి కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ జిల్లా బాగేవాడిలో క్రీ.శ.1134లో ఆనందనామ సంవత్సరంలో జన్మించిన బసవేశ్వరుడు వీరశైవ సంప్రదాయాన్ని మహోజ్వలంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప భక్తుడు. లింగాయత ధర్మ సృష్టికర్త, విశ్వగురువు, మహా మానవతావాది. స్త్రీ, పురుష అసమానతలను తొలగించడానికి కృషి చేసిన అభ్యుదయవాది బసవేశ్వరుడు. బాల్య వివాహాలు, సతీ



సహగమనం వంటి దురాచారాలను రూపుమాపేందుకు ఆయన ఆనాడే కృషి చేశారు. దురాచారాలు స్వార్థపరుల సృష్టి అంటూ వాటిపై సమరభేరి మోగించారు. తద్వారా సర్వసమానత్వమే శాంతికి మూలమని ఉపదేశించారు. అదే లింగాయత ధర్మం. అనాదిగా వస్తున్న మూఢ నమ్మకాలను, ఆచారాలను బసవణ్ణ తీవ్రంగా ఖండించారు. ఆయనకు పూర్వం స్త్రీలకు, పంచములకు ధార్మిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులు ఉండేవి కావు. బసవణ్ణ ఆగమనంతో అందరూ అన్ని బంధాల నుంచి విముక్తి పొందారు. సమాజ నిర్మాణంలో ఆయన దార్శనికత, నాయకత్వం ఇప్పటికీ స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. బసవణ్ణకు పూర్వపు యుగంలో పంచములకు, వెనుకబడిన కులాల వారికి దేవాలయంలోకి ప్రవేశం ఉండేది కాదు. దాన్ని రూపుమాపే ఉద్దేశంతో సమ సమాజ స్థాపన కోసం దేవుడినే భక్తుడి వద్దకు తీసుకురావడానికి ఇష్టలింగాన్ని బసవేశ్వరుడు కనిపెట్టారు. పరమ శివునికి ప్రతిరూపమైన ఇష్టలింగాన్ని చేతికిచ్చి గుడి సంస్కృతిని, కుల వ్యవస్థను అంతమొందించారు. ఆచార పారాయణులు పంచములను గుడిలోపలకి రానివ్వనపుడు ఆ గుడిలోని లింగాన్ని తెచ్చి వారి ఒడిలో ఉంచిన మహనీయుడు బసవణ్ణ. మాంసాహారాన్ని త్యజించి శాకాహారాన్ని స్వీకరించడం ఇష్టలింగాధరణ, ఇష్టలింగ పూజ. ఇదే బసవణ్ణ సూచించిన భక్తి మార్గం. మనుషుల మధ్య, మతాల మధ్య సామరస్యం ఉండాలని ఆకాంక్షించిన ఆయన మొట్టమొదటి కులాంతర వివాహం చేసి సమాజ గమనాన్ని ప్రభావితం చేశారు. అందులో జాతి, కుల, వర్గ, వర్ణ భేదాలు లేకుండా అందరికి సమాన అవకాశం కల్పించిన అపూర్వ ప్రజాస్వామ్యవాది బసవణ్ణ. నేటి ప్రభుత్వాలు, పాలకులు బసవేశ్వరుడిని ఆదర్శంగా తీసుకోవాలి. బీసీలు, మహిళలు, బలహీనవర్గాలకు చట్టసభల్లో అడుగుపెట్టేందుకు అవకాశం కల్పించాలి.

# వసతి గృహాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

## ధరూర్‌లో బీసీ బాలుర వసతి గృహం తనిఖీ




గద్వాల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం, ధరూర్‌లో మంగళ వారం ప్రత్యేక తనిఖీలు నిర్వహిం చారు. "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సంక్షేమ వసతి గృహాల్లో పారిశుద్ధ్య నిర్వహణ మౌలిక వసతుల పరిస్థితులపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. స్పెషల్ ఆఫీసర్, ఎమ్మార్వో నందిని మేడం వసతి గృహాన్ని సందర్శించి వంటశాల, స్నానపు గదులు, మరుగుదొడ్లు, ఆఫీస్ రూమ్, స్టోర్ రూమ్, లివింగ్ రూమ్ తదితర భాగాలను పరిశీలించారు. హాస్టల్ పరిసర ప్రాంతాల పరిశుభ్రతను కూడా సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదవృద్ధులకు ఆవిర్భావ సాయం...



జగిత్యాల ఎప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 12 మంది పేద వృద్ధులకు నూతన వస్త్రాలు గొడుగులు పాదరక్షలు జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అందజేసి సన్మానించారు సోమవారం సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటం చేస్తామన్నారు ఉద్యోగుల జేఏసీ ప్రభుత్వం ముందుంచిన 63 డిమాండ్ల ను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిసి హన్మంత్ రెడ్డి సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్ కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు నాయకులు సత్యనారాయణ ఎండీ యాకూబ్ నారాయణ సయ్యద్ యూసుఫ్ రాజేశ్వర్ ఎండీ ఎక్బల్ పబ్బా శివానందం కుందేళ్ల మురళి కండ్లే గంగాధర్ రెవిన్యూ యాకూబ్ విజయ లక్ష్మి కరుణ తదితరులు పాల్గొన్నారు

# పేదల సొంతింటి కల సాకారం



శంకర్ పల్లి 20 (వుదయం) ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, "పేదలకు గృహం అనేది భద్రత, గౌరవం, భవిష్యత్తుకు బలమైన పునాది. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎన్నో కుటుంబాలు సొంత ఇంటి కలను సాకారం చేసుకుంటున్నాయి. ప్రతి అర్హుడికి ఇల్లు అందేలా కృషి చేయడం మా ప్రధాన లక్ష్యం.అనంతరం శంకర్ పల్లి పట్టణంలో నిర్వహించిన మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. మహాత్మా బసవేశ్వర గారు సమాజంలో సమానత్వం, న్యాయం, శ్రమకు గౌరవం అనే విలువలను బోధించారు. ఆయన ఆలోచనలు ఈరోజు కూడా ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఆయన చూపిన దారిలో నడుస్తూ సమాజ అభివృద్ధికి మనమంద కలిసి కృషి చేయాలి. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం ప్రజలతో కలిసి ముందుకు సాగుతాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు,బసవే శ్వర భక్తులు పాల్గొన్నారు

# పేటలో ఘనంగా బసవేశ్వర స్వామి జయంతి వేడుకలు

నారాయణపేట ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి) శ్రీ పరాభవ నామ సంవత్సరం బసవేశ్వర జయంతి సందర్భమును పురష్కరించుకొని నారాయణపేట సరాఫ్ బజారులో వెలసిన శ్రీ బసవేశ్వర వీరభద్రస్వామి వారి ఆలయములో జయంతి వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీవారికి ఉదయము 7గంబిన్నఁడి 9,గశిబి వరకు రుద్రాభిషేకము, అష్టోత్రము, మహా మంగళహారతి, నివేధన, తదుపరి 10 గంటలకు శ్రీ వారి ఆలయమునందు పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయంశి 11: 30 లకు శ్రీవారి డోలారోహణము,సాయంత్రము శ్రీవారి చిత్రపటముతో కాడెద్దుల జతలతో ఊరేగింపు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బుస్సయ్య స్వామి, మంజు, సంఘం బసప్ప, జయప్ప ,టీవీ 5 రవి, పవిత్ర, శైలు, మధులత మానస తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి విభాగం పిడిఎస్ యు మహనీయుల జాతర పోస్టర్ ఆవిష్కరణ -- విజయవంతానికి పిలుపు



చేవెళ్ల ఏప్రిల్ 20 (వుదయం) చేవెళ్ల పట్టణంలో ఈనెల 30న నిర్వహించనున్న మహనీయుల జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సోమవారం పిడిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ...ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత ఇటికాల బిక్షపతి మాట్లాడుతూ...జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయులు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం, కుల నిర్మూలన కోసం, మహిళల సమానత్వం కోసం, విద్య హక్కు కోసం విశేషంగా పోరాటం చేశారని తెలిపారు. అంబేద్కర్ సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పేందుకు చేసిన కృషి, సావిత్రిబాయి పూలే మహిళా విద్య కోసం చేసిన పోరాటం, జ్యోతిరావు పూలే సామాజిక సంస్కరణలు---ఇవి అన్నీ నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఈ మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ జాతర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కులమతాలకతీతంగా ప్రజలందరూ భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహనీయుల జాతర వైస్ చైర్మన్ రామస్వామి, కోశాధికారి మల్లేష్, సీనియర్ జర్నలిస్ట్ సున్నపు ప్రవీణ్, మల్లెపల్లి శ్రీనివాస్, పిడిఎస్‌యు చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో బసవేశ్వర జయంతి ఉత్సవాలు

## పాల్గొన్న ఎమ్మెల్యే చింతల ప్రభాకర్



సదాశివపేట వుదయం సదాశివపేట పట్టణంలోని బసవేశ్వర మందిరంలో బసవేశ్వర జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధల నడుమ జరిగిన ఈ వేడుకలు స్థానికంగా విశేష ఆకర్షణగా నిలిచాయి. ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో మందిరానికి చేరుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గారు ముఖ్య అతిథిగా హాజరై బసవేశ్వరుని విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, సమాజానికి ఆయన బోధనలు ఎంత ప్రాముఖ్యమైనవో వివరించారు. సమానత్వం, న్యాయం, సేవా భావం వంటి బసవేశ్వరుని సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మునిపల్లి అంజమ్మ, కౌన్సిలర్ అపర్ణ శివరాజ్ పాటిల్, రాష్ట్ర నాయకులు శివచంద్ర కుమార్ పాటిల్ కూడా కార్యక్రమంలో పాల్గొని ఉత్సవాలను మరింత శోభాయమానం చేశారు. అలాగే సమాజ అధ్యక్షులు గదిగా రాజు, కార్యనిర్వహక అధ్యక్షులు అన్నిశెట్టి జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సిద్ధికేర్ వినోద్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్ (అడ్వకేట్) తదితరులు పాల్గొన్నారు. ఇక రాచప్ప, రమేష్, రవి, సురేష్, శేఖర్, సతీష్, రవణప్ప, షాబాద్ వీరన్న, విశ్వనాథ్, ప్రవీణ్, లోకేష్, మల్లేశం, వీరు, వైద్యనాథ్, నర్సింల, నాగు తదితర సమాజ సభ్యులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తానికి ఈ బసవేశ్వర జయంతి ఉత్సవాలు భక్తి, ఐక్యత, సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచాయి. సమాజ సభ్యులందరూ ఒకచోట చేరి గురువుని స్మరించుకోవడం ద్వారా పరస్పర బంధాలను మరింత బలపరచుకున్నారు.


# చీలాపూర్‌లో ఘనంగా మహాత్మ బసవేశ్వర 893వ జయంతి వేడుకలు



బెజ్జంకి,ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి) సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని చీలాపూర్ గ్రామంలో మహాత్మ బసవేశ్వర (బసవన్న) 893వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శానగొండ స్వరూప- భాస్కరచారి ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ, తత్వవేత్త-సామాజిక సంస్కర్త అయిన బసవన్న సమానత్వం, సత్యం, న్యాయం వంటి విలువలను సమాజానికి బోధించారని చెప్పారు. "కష్టపడి పనిచేయడమే నిజమైన భక్తి" అనే ఆయన సందేశం నేటికీ మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా మానవతా విలువలను ఆచరణలో పెట్టడం ద్వారా ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమ్మెర లక్ష్మారెడ్డి, వార్డ్ మెంబర్ కొంకటి రాములు, అమరాజు మహిపాల్, లింగ బలిజ కులస్తులు, పవాడి నాగయ్య, టేకుమల్ల రాజేశం, పవాడి నాగరాజు, పవాడి ఉమేష్, పవాడి రమేష్, పవాడి హర్షవర్ధన్, పవాడి చరణ్, కాంగ్రెస్ నాయకులు శానగొండ శరత్ కుమార్, బండిపెల్లి శ్రీకాంత్, అమరాజు నవీన్, కొంకటి శ్రీనివాస్, బండ కుమార్, కొంకటి రాజు, పాము వీరేశం తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఘనంగా బసవేశ్వర జయంతి

## మహాత్మా బసవేశ్వరుడికి పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించిన టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి



సంగారెడ్డి వుదయం. మహాత్మ బసవేశ్వర జయంతి సందర్భంగా టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డిలోని బసవేశ్వర విగ్రహాలకు పూల మాలలు సమర్పించారు. మొదట సంగారెడ్డి పట్టణంలోని ఎలక్ట్రిసిటీ కార్యాలయంలో ఉన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు., ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.తరువాత బైపాస్ రోడ్డులోని బసవేశ్వర విగ్రహానికి ఆవె సమర్పించారు. ఈ సందర్భంగా లింగాయత్ సమాజ్ ఆధ్వర్యం లో నిర్మలా జగ్గారెడ్డి ని , మున్సిపల్ చైర్మన్ , కౌన్సిలర్ ల ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాయకమే కైలాసం అని మహాత్మా బసవేశ్వరుడు శ్రమ యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పాడన్నారు. సామాజిక సంస్కరణ కోసం, సామాజిక అసమానతలు, కుల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్తగా బసవేశ్వరుడి పాత్రను నిర్మల జగ్గారెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, నాయకుడు కూన సంతోష్, కౌన్సిలర్లు వంశీ, సతీష్ రెడ్డి, హరిష్ , లింగాయత్ సమాజ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎరిత్రో రసాయన పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం

- రియాక్టర్లలో సాల్వెంట్లు లోడ్ చేసే క్రమంలో సంభవించిన ప్రమాదం
- గడ్డపోతారం పారిశ్రామికవాడలో ఘటన
- పది రోజుల వ్యవధిలోనే రెండో భారీ అగ్ని ప్రమాదం
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం



జిన్నారం ఏప్రిల్ 20(వుదయం ప్రతినిధి) గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని ఎరిత్రో రసాయన పరిశ్రమలో సోమవారం సాయంత్రం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పెద్ద ఎత్తున నల్లని దట్టమైన పొగలు వ్యాపించడంతో ఒకసారిగా పరిశ్రమలోని కార్మికులు భయాందోళనకు గురై బయటకు పరుగులు తీశారు. అప్రమత్తమైన యాజమాన్యం వెంటనే ఫైర్ స్టేషన్ సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు. ఎగిసిపడుతున్న మంటలను మూడు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. రియాక్టర్లలో సాల్వెంట్లు లోడు చేసే క్రమంలో స్పార్క్ రావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఉంటాయని పోలీసు అధికారులు చెబుతున్నారు. నర్సాపూర్, ఎటిరో పరిశ్రమ, జీడిమెట్ల డిపార్ట్మెంట్ ఫైర్ ఇంజన్లు మంటలను పూర్తిగా అదుపు చేశాయన్నారు. ప్రాణ నష్టం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు. కాగా అగ్ని ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డీఎఫ్ఓ నాగేశ్వరరావు ఘటన స్థలాన్ని సందర్శించారు.

# ఘనంగా బసవేశ్వర జయంతివేడుకలు

**బసవేశ్వరుడు చూపిన మార్గంలో నడవాలి.**
**కుల రైతు సమానత్వ సమాజం కోసం కృషి చేసిన గొప్ప సంస్కర్త.**
**ఖేడ్ ఎమ్మెల్యే,మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నారు.**



నారాయణఖేడ్ ఏప్రిల్ 20(వుదయం)నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ గ్రామంలో జగజ్యోతి బసవేశ్వర స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ శేట్కర్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలోని బసవేశ్వర స్వామి విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించరు. అనంతరం గ్రామ ప్రజలందరికీ బసవ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ:
కుల రహిత, సమానత్వ సమాజం కోసం కృషి చేసిన గొప్ప సంస్కర్త మహాత్మా బసవేశ్వరుడని,'కాయకవే కైలాసం' (పనే దైవం) అని నమ్మి, శ్రమకు గౌరవాన్ని కల్పించిన ఆయన బోధనలు నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకంఅన్నారు. ప్రతి ఒక్కరూ బసవేశ్వరుని అడుగుజాడల్లో నడుస్తూ, సమాజ అభ్యున్నతికి తోడ్పడాలి" అని పిలుపునిచ్చారు.పనిని మించిన దైవం లేదు కష్టాన్ని మించిన భక్తి అంటూ చేసే పనిలోనే దేవున్ని చూసే మార్గాన్ని చూపించి కాయకామే కైలాసం అనే కొత్త ఒరవడికి నాంది పలికాడు అసమేశ్వరుడు అని అన్నారు. సమాజంలో ఆనాడు ధర్మం పేరిట జరుగుతున్న దురాచారాలను ఆయన చలించి అవన్నీ స్వార్థపరుల దృష్టి అంటూ సాంఘిక విప్లవానికి తీశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినయ్, మల్లయ్య,వీరన్న, రామన్న,రావి,మల్లప్ప,అంజన్న, బానాపురం రాజు,రుక్మిణి గోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు,ఆనంద్ స్వామి,
గ్రామ స్థానిక ప్రజా పెద్దలు ప్రతినిధులు,నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ అంశాలకు ప్రథమ ప్రాధాన్యత..



పటాన్చెరు (వుదయం) ప్రజలకు అత్యంత ఆవశ్యకమైన తాగునీరు సరఫరా, నిరంతర విద్యుత్ పంపిణీ, పారిశుధ్యం అంశంలో అలసత్వం వహించవద్దని.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలని ఆయా శాఖల ఉన్నత అధికారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. సోమవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో అమీన్పూర్, పటాన్చెరు బల్దియా డిప్యూటీ కమిషనర్లు, ఆయా మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ చైర్మన్లు, విద్యుత్, నీటిపారుదల, పిసిబి, జాతీయ రహదారులు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల, జలమండలి, పరిశ్రమలు, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులతో వివిధ అంశాలపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, నిర్దేశించిన సమయంలో తాగునీరు పంపిణీ చేయాలని సూచించారు. లో వోల్టేజి సమస్యలు తలెత్తకుండా విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఐదు మున్సిపాలిటీలకు మంజూరైన 75 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు అతి త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలోని 9 డివిజన్ల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వంతో చర్చించి మరిన్ని నిధులు కేటాయించబోతున్నట్లు తెలిపారు. అమీన్పూర్ పరిధిలో 23 కోట్ల రూపాయలతో 55 పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నూతన కాలనీలకు సైతం మంచినీటిని పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని జలమండలి జిఎం శ్రీనివాస్ కు సూచించారు. నూతన పైపులైన్ల ఏర్పాటు కోసం నిధులు కేటాయించాలని ఇప్పటికే జలమండలి ఎండి అశోక్ రెడ్డికి సైతం విన్నవించడం జరిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మంచినీటి పంపిణీ అంశంలో జాప్యం జరగకూడదని ఆదేశించారు. బల్దియా పరిధిలోని పార్కుల సుందరీకరణ కోసం 10 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని సంబంధిత అధికారులు తెలిపారు. అభివృద్ధి పనుల అంశంలో విద్యుత్, జలమండలి, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శరవేగంగా జరుగుతున్న పట్టణీకరణ మూలంగా ప్రభుత్వ భూముల లభ్యత అత్యంత ఆవశ్యకమని.. ప్రజా ప్రతినిధులు, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను పరిశ్రమలకు కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే జిఎంఆర్ ను కోరారు. ఇందుకు భిన్నంగా పరిశ్రమల పేరుతో ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్, పరిశ్రమలకు కేటాయిస్తే ప్రజా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని నల్తూరులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు కొనసాగుతున్నాయని.. అతి త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 993 సర్వే నెంబర్ లో నవోదయ పాఠశాల ఏర్పాటు కోసం భూమి కేటాయింపు జరిగిందని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు.

# పోషకాహారంతోనే మనిషికి సంపూర్ణ ఆరోగ్యం

- పోషణ పక్వాడా పై అవగాహన... గ్రాడ్యుయేషన్ డే
- ఐసిడిఎస్ సూపర్వైజర్ అలువాల భారతి



కోరుట్ల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) పోషకాహారం తోనే మనిషికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ అలువాల భారతి అన్నారు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ సాయిరాం నగర్ 1వ అంగన్వాడి కేంద్రంలో పోషక పక్వాడా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పోషకాహారం ద్వారానే మనిషికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ అలువాల భారతి అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం గర్భిణీ స్త్రీలు బాలింతలు 0-6 సంవత్సరాల పిల్లలు తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు జంక్ ఫుడ్ తినకుండా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు 3 - 6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ఆట పాటల తో పాటు విద్యను అందించడం జరుగుతుందని భారతి తెలిపారు అనంతరం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు అనంతరం మహిళలకు శ్రీమంతాలు చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ భారతి అంగన్వాడీ టీచర్స్ టీ శోభారాణి సిహెచ్ మాధవి బి శంకరమ్మ ఆయమ్మ విజయ చిన్నారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్షలు



కోరుట్ల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ గడి బురుజులు (గ్రామకంఠ /అబాది) స్థలాలపై వేసిన విఎల్టిలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తేదీ 21 4 2026 మంగళవారం పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు చేపట్టాలని అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక పక్షాన తీర్మానించారు సోమవారం స్టేషన్ సి ప్రభాకర్ భవన్ లో జరిగిన సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల ప్రతినిధులు మేధావులు పాల్గొని గడి బురుజుల భవిష్యత్తుపై చర్చించారు సమావేశంలో ప్రధానంగా పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి గడి బురుజుల పరిధిలోని ఖాళీ భూములకు ఇచ్చిన వాకెంట్ ల్యాండ్ ట్యాక్స్ (వి ఎల్ టి ) లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ అంశంపై పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు చేపట్టాలని నిర్ణయించారు అదేవిధంగా గడి బురుజుల ఖాళీ స్థలాలను భూ అక్రమార్కుల నుంచి కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ భూములను ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు కూరగాయల మార్కెట్ పార్కు వంటి ప్రజా అవసరాల కోసం వినియోగించడంతో పాటు ఇప్పటికే ఉన్న మైసమ్మ తల్లి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు అలాగే కోనేరు ను పునరుద్ధరించి ఈ ప్రాంతంలోని పురాతన చారిత్రక కట్టడాలను సంరక్షించాలని తీర్మానించారు ఈ నేపథ్యంలో నిర్వహించనున్న నిరసన దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల ప్రతినిధులు మేధావులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని సమావేశం ను విజయవంతం చేయాలని కోరారు ఈసమావేశంలో నాయకులు చెన్న విశ్వనాథం పేట భాస్కర్ ఎండి ముజాహిద్ చింతా భూమేశ్వర్ ఎండి ముజీబుర్ రెహమాన్ సుతారి రాములు తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు కుంచెం శంకర్ శనిగారపు రాజేష్ పోతాని సత్యం న్యాయవాది బర్ల సంతోష్ గణేష్ వికాస్ రమేష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వాలీబాల్ టోర్నీ

- మొదటి స్థానంలో రాజన్న సిరిసిల్ల



కోరుట్ల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి:) కోరుట్ల పట్టణంలో ఎస్ పి రాజ్ స్మారక ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ తేదీ 18 నాలుగు 2026 నుండి ఏదీ 194 2026 వరకు నిర్వహించారు ఇట్టి టోర్నమెంటులో సుమారు 20 జట్లు పోటీ పడగా రాజన్న సిరిసిల్ల జట్టు మొదటి స్థానం కైవసం చేసుకోగా కోరు ప్రాజెక్టు రెండవ స్థానం కైవసం చేసుకుంది మూడో స్థానంలో రాయికల్ జట్టు నిలిచింది మొదటి స్థానం సంపాదించిన రాజన్న సిరిసిల్ల జట్టుకు ప్రథమ బహుమతిగా 15 వేల రూపాయలు రెండవ స్థానంలో నిలిచిన కోరుట్ల జట్టుకు 10 వేల రూపాయలు మూడో స్థానంలో నిలిచిన రాయికల్ జట్టుకు 5 వేల రూపాయల నగదు బహుమతితో పాటు కప్పు ను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ వెంకట్ రెడ్డి గంగాధర్ సిహెచ్ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అందజేసినట్లు ఆర్గనైజర్ ఎంఏ భారీ తెలిపారు.

# కేసీఆర్ సభకు హరీష్ రావు గైర్హాజర్

- బిఆర్ఎస్ లో మొదలైన ముసలం
- జీవన్ రెడ్డి చేరికపై హరీష్ రావు వ్యతిరేకం
- జీవన్ రెడ్డి ది ఐరన్ లెగ్ అంటున్న బిఆర్ఎస్ నేతలు

జగిత్యాల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలోని మోతే రోడ్డు లో గల పార్టీ కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ విలేఖరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన్ రెడ్డి చేరిక సమయంలో బీఆర్ఎస్ పార్టీలో ముసలం మొదలైందని జీవన్ రెడ్డి చేరికను వ్యతిరేకిస్తున్న హరీష్ రావు జగిత్యాల సభ కు వెళ్లకుండా రహస్యంగా హరీష్ రావు ఢిల్లీ వెళ్లారని యేడాది తర్వాత బయటకు వచ్చి జగిత్యాల బహిరంగ సభలో పాల్గొంటున్న కేసీఆర్ సభకు వెళ్లకుండా హరీష్ రావు ఢిల్లీకి పయనమయ్యారని పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్న సభకు సీనియర్ నాయకుడు హరీష్ రావు ఎందులు గైర్హాజరు అయ్యారో చెప్పాలని జీవన్ రెడ్డి చేరిక పైన హరీష్ రావు అసంత్రుప్తిగా ఉన్నారని ఆయన చేరికను మొదటి నుంచి హరీష్ రావు వ్యతిరేకిస్తున్నారన్నారు జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించడానికి కూడా హరీష్ రావు ఇష్టపడడం లేదని హరీష్ రావు ఇంటికి వెళ్లి బుజ్జగించి తనతో జగిత్యాల కు కేటీఆర్ తీసుకువచ్చారని కేసీఆర్ ను కలవడానికి జీవన్ రెడ్డి ఫామ్ హౌస్ కు వెళ్లినప్పుడు కూడా అక్కడ హరీష్ రావు కనిపించలేదన్నారు ఆ సమయంలో కేసీఆర్ కేటీఆర్ తోనే జీవన్ రెడ్డి భేటీ అయ్యారని తేదీ 20 4 2026 సోమవారం జీవన్ రెడ్డి చేరిక సమయంలో జగిత్యాల రాకుండా హరీష్ రావు డిల్లీ వెళ్లారని జీవన్ రెడ్డి ది ఐరన్ లెగ్ గా భావిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు జీవన్ రెడ్డి కారణంగా బీఆర్ఎస్ లో చీలిక వచ్చే అవకాశం ఉందని పార్టీ శ్రేణుల్లో చర్చ మొదలైందన్నారు జీవన్ రెడ్డి చేరిక బీఆర్ఎస్ కు ఒక్క రోజు పండుగే అని ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి బయటకు పోయి కొత్త పార్టీ పెట్టనున్న కవిత జీవన్ రెడ్డి ఎపిసోడ్ తో మరింత నారాజ్ లో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారని చేరిక నచ్చని కొందరు బిఅర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో జీవన్ రెడ్డి ఫ్లెక్సీ లు తొలగించారని తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని హరీష్ రావు కి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల విజ్ఞప్తి చేస్తున్నారు బీజేపీలో చేరాలన్న ఆలోచన చేయొద్దని హరీష్ రావు బిఆర్ఎస్ నేతలు సూచిస్తున్నారు బీఆర్ఎస్ లోనే ఉండి జీవన్ రెడ్డి చేరిక పై మనం పోరాడుదామని హరీష్ రావు కు స్పష్టం చేశారు జీవన్ రెడ్డి లాంటి ఐరన్ లెగ్ ను పార్టీలో ఉండే ఎదుర్కొందామని ఎమ్మెల్యేలు అంటున్నారు పార్టీని కాపాడుకుందామని హితవు పలికారు జీవన్ రెడ్డి వల్ల ఎన్ టి ఆర్ తక్కువ వ్యవధిలో నాదెండ్ల భాస్కర్ పదవి కోల్పోయారని 2009 లో రెండవ సారి కాంగ్రెస్ అధికారం లోకి వచ్చినా వైఎస్ఆర్ స్వర్గస్థులు అయ్యారని జగిత్యాల బిఅర్ఎస్ శ్రేణులు జీవన్ రెడ్డి నీ ఐరన్ లెగ్ గా భావిస్తున్నారన్నారు రెండవ సారి ఎమ్మెల్యే గా గెలిచా ఇరిగేషన్ పై పూర్తి అవగాహన ఉందని మేడిగడ్డ సభలో ముఖ్యమంత్రి ఇరిగేషన్ అభివృద్ధి నుల పై స్పష్టమైన ఆదేశాలు హామీలు ఇస్తారని భావిస్తున్నని జగిత్యాల అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పనిచేస్తున్నానని రాష్ట్ర స్థాయి రాజకీయాల్లో జీవన్ రెడ్డి పార్టీ వీడడంలో నా జోక్యం ఎప్పుడు లేదని గతంలో జీవన్ రెడ్డి రేవంత్ కావాలి కేసీఆర్ పోవాలి అన్నారు ఒక మాసం నుండి రేవంత్ పోవాలి కేసీఆర్ రావాలి అని అంటున్నారు ఇవి పూర్తిగా ప్యాకేజీ మాటలు ఇలాంటి మాటలు



సీనియర్ రాజకీయ అనుభవం ఉండి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ టిపిసిసి సెక్రటరీ బండ శంకర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త మోహన్ మైనార్టీ అధ్యక్షులు మన్సూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి సీనియర్ నాయకులు దామోదర్ రావు గట్టు సతీష్ అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ నక్కల రవీందర్ రెడ్డి గోలి శ్రీనివాస్ జిల్లా యూత్ అధ్యక్షులు బీరం రాజేష్ కత్రోజ్ గిరి శరత్ రావు ముకేష్ ఖన్నా పలువురు కౌన్సిలర్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 130 కోట్లతో మెడికల్ కాలేజీ వసతి గృహ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



గద్వాల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని దౌదర పల్లి సమీపంలో 130 కోట్ల వ్యవంతో మెడికల్ కాలేజీ వసతి గృహం ( హాస్టల్) నిర్మాణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే కి కాంట్రాక్టర్స్ శాలువా కప్పి పుష్పగుచ్ఛమం ఇచ్చిన ఘనంగా సత్కరించారు. మెడికల్ కాలేజీ వసతి గృహం హాస్టల్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గం లో దౌదర పల్లి సమీప ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉన్నది కావున ఈ ప్రాంతంలో నర్సింగ్ కాలేజీ మెడికల్ కాలేజ్ నిర్మాణం చేయడం జరుగుతుంది. మెడికల్ హబ్బీగా ఏర్పాటు చేయడం జరిగింది. గద్వాలలో సరైన వైద్య సదుపాయాలు లేకపోవడంతో ఈ ప్రాంతంలోని ప్రజలు కర్నూలు, హైదరాబాద్ వంటి పట్టణాలకు వెళ్లి చికిత్సలు పొందడం జరుగుతుందని, భవిష్యత్తులో గద్వాలలోనే ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని రకాల వైద్య కు సంబంధించిన చికిత్సను అన్ని వ్యాధులకు సంబంధించిన ఆపరేషన్స్ చేసే విధంగా అవి టెక్నాలజీతో కార్పొరేటర్స్ స్థాయిలో అన్ని రకాల వైద్య సదుపాయాలు నిర్మాణం చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మెడికల్ కాలేజీ వసతి గృహంలో అన్ని రకాల సదుపాయాలతో ఏర్పాటు చేయాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులో తీసుకురావాలని కాంట్రాక్టర్ సూచించారు. అదేవిధంగా త్వరలోనే సీఎం, వైద్యార్థశాఖ మంత్రులచే మెడికల్ కాలేజీ భూమి పూజ నర్సింగ్ కాలేజీ ప్రారంభోత్సవం చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. మెడికల్ కాలేజీ తో పాటు పీజీ కళాశాల కూడా ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తానని అని తెలపారు. మెడికల్ కాలేజీ వసతి గృహం హాస్టల్ నిర్మాణానికి కృషి చేసిన సీఎం కి, రాష్ట్ర మంత్రివర్యులకు గద్వాల ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, సిబ్బంది, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలన

- జిల్లా సుపరెండెంట్ ఆఫ్ అశోక్ కుమార్
- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



జగిత్యాల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా తేదీ 20 4 2026 సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 గురు అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అధికారుల ఆదేశించిన జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలి

- జిల్లా అదరపు కలెక్టర్‌కి వినతి పత్రం
- బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



గద్వాల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి): గద్వాల పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో రైతులు మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలని ధర్నా చేయడంతో జిల్లా బిజెపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ గద్వాల మార్కట్ యార్డ్ లో కొనుగోలు ప్రారంభంచారు. కాని అక్కడ సరియైన కాంట, ధాన్యం కొలిచేందుకు లేబర్ సరియైన విధంగా లేనందు వల్ల కొనుగోలు చాల మందకోడిగా నడుస్తుంది. దీని వల్ల రైత్తులు వారం రోజల నుండి మార్కెట్లో రాత్రి, పగలు కాపాల కాయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అదే విధంగా కొంతమంది బడా బాబులు రేకమేండేషన్ తో వచ్చి వారియొక్క ధాన్యాని కాంట వేయించుకుంటున్నారు. చిన్న కారు రైతులకు మార్కెట్ లో ఎవరు పట్టిచ్చుకోవడం లేదని అన్నారు.మ ఈ రెండు-మూడు రోజులో వర్షం వచ్చే అవకాశం ఉన్నందున రైతుల ధాన్యం తడుస్తుందని వెంటనే కొనుగోలు కేంద్రం లో కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.మండలానికి ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఉంటే రైతులకు కొంత మేలు జరుగుతుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ కి వినతిపత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎజెండా పొందుపరిచిన అంశాన్ని తొలగించాలి

- సర్వే నెంబర్ 1215 లోని 19.5 పరంపోగు భూమి మున్నూరు కాపు పటేల్ సంక్షేమ సంఘానికి చెందినదే
- మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ లకు వినతి పత్రం సమర్పణ
- ముఖ్యఅతిథిగా జిల్లా మున్నారు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ



కోరుట్ల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) మున్నూరు కాపు పటేల్ సంక్షేమ సంఘానికి సంబంధించిన సర్వే నెంబర్ 1215 లోని 19.5 పరంపోగు భూమి మున్నూరు కాపు పటేల్ సంక్షేమ సంఘానికి చెందినదేనని కోరుట్ల పట్టణానికి చెందిన 20 కాపు సంఘాల (ఆమ్ సంఘం) నేతలు సోమవారం కోరుట్ల పట్టణ వేములవాడ రోడ్డులో గల హనుమాన్ దేవాలయం నుండి జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీగా వెళ్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ కు మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో పాటు 33 మంది కౌన్సిలర్లకు వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడగా ఇట్టి స్థలాన్ని రెవెన్యూ అధికారులు మున్సిపల్ కు అప్పగించారని అడిగారు.

అలాంటిదేమీ లేదని అధికారులు చెప్పడంతో వెంటనే మున్సిపల్ ఎజెండా నుంచి తొలగించాలని అధికారులకు సూచించారు అనంతరం జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ స్థానిక నాయకులతో కలిసి మాట్లాడుతూ కోరుట్ల పట్టణ మున్నూరు కాపు పటేల్ సంక్షేమ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక ధర్మపురి వాడలోని పీతేరుకుంటగా పిలవబడే సర్వేనెంబర్ 1217 లో గల 19.5 గుంటల పరం పోగు భూమిని సుమారు 35 - 40 సంవత్సరాల నుండి అట్టి స్థలాన్ని కాపాడుకుంటూ వస్తూ మోకాపై ఉన్నాం ఇట్టి స్థలంపై గతంలోనే అప్పటి జిల్లా కలెక్టర్ స్మితా సబర్వాల్ సంబంధిత రెవెన్యూ అధికారులతో విచ్చేసి భూమి పూజ చేసి స్థలాన్ని మున్నూరు కాపు పటేల్ సంక్షేమ సంఘానికి అప్పగించారు కానీ ఇటీవల ఇట్టి స్థలాన్ని మున్సిపల్ ఆధ్వర్యంలో పార్క్ ఏర్పాటు చేయాలని ఏజెండాలో పొందుపరిచారు దీనిపై మున్సిపల్ అధికారులకు పూర్తి స్థాయి సమాచారం లేకపోవడంతో ఎజెండాలో పొందుపరిచారని వెంటనే తొలగించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత లతో పాటు 33మంది కౌన్సిలర్ లకు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ జిల్లా మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు బండారి శంకర్ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి నాయకులు బండారి శ్రీనివాస్ జాప లచ్చన్న గుర్రాల ప్రవీణ్ నీలి శ్రీనివాస్ పుప్పాల గంగారం నవీన్ వెంకట్ టేకుల నరేష్ సాగర్ నాగరాజు ఆంజనేయులు లక్ష్మీనారాయణ ప్రవీణ్ వినయ్ పురుషోత్తం పూర్ణ అజిత్ పట్టణానికి చెందిన 20 కాపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన-2027' శిక్షణ కార్యక్రమం



అలంపూర్ ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి): భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించనున్న సెన్సస్-2027 (జనగణన) ప్రక్రియలో భాగంగా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో శిక్షణ కార్యక్రమాలను జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్ ఎం. ఎస్ స్వామి నాథన్ డిజిటల్ రూమ్ నందు ఫేస్-1,లో హౌస్‌లిస్టింగ్ మరియు హౌసింగ్ సెన్సస్ పై ఎన్యూమరేటర్లు మరియు సూపర్‌వైజర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. అయిజ మున్సిపాలిటీ కమిషనర్ సైదులు, ఫీల్డ్ ట్రైనర్ ఎం.కలిముల్లా, మల్లికార్జున్ ల ఛార్జ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో జనగణన కీలక పాత్ర పోషిస్తుందని, సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని సూచించారు. మొదటి విడత గృహాల జాబితా, గృహ గణన ప్రక్రియ. నినాదం: "జనగణనతో ప్రజా సంక్షేమం" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్, ఇతర మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైజింగ్ హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




కోరుట్ల ఏప్రిల్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ రతాల పంప్ ఏరియాలో రైజింగ్ హైస్కూల్లో సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు ప్రీమియస్ క్లాస్ కి బాయ్ బాయ్ చెప్తూ నూతన క్లాస్ కి వెల్కం చెప్పారు ప్రమోట్ అయిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ కుడేల రాజేంద్రప్రసాద్ ప్రిన్సిపాల్ కుడేల లిఖిత సర్టిఫికెట్స్ అందజేశారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కేరింతలతో తమ మిత్రులతో ఆనందాన్ని పంచుకున్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ కుడేల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తులో పిల్లలు ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కుడేల లికిత డైరెక్టర్ చిప్ప మోహన్ షహనాజ్ బేగం ఉపాధ్యాయులు భవాని రమ్య విద్యారాణి లత కవిత సుమయ్య కార్తీక్ వెన్నెల జ్యోతి అంకిత సంజన మాధురి మౌనిక సుమన్ రాజేందర్ నాగరాజ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.